భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

12, సెప్టెంబర్ 2025, శుక్రవారం | భారత్ సమాచార్

# టీవైజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సీనియర్ జర్నలిస్ట్




**భారత్ సమాచార్.నెట్, మెదక్**: కౌడిపల్లి మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అల్మాయిపేట సత్యనారాయణకు రాష్ట్ర టీవైజేఎఫ్ (తెలంగాణ యంగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాను స్థానిక, జిల్లా సభ్యులతో కలిసికట్టుగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవికుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని కథనాలు

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్